ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 20-06-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈ ఉదయం 24 గంటల కౌంట్‌డౌన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
2. రాష్ట్రంలో సాగు యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతుభరోసా సాయం అందుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
3. రైతుభరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి వరకు సుమారు 62 లక్షల 47 వేల మంది రైతుల ఖాతాల్లో 6 వేల 404 కోట్ల రూపాయలు జమ చేసింది.
4. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు పలు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**IYD COUNTDOWN**

భారతదేశం ప్రపంచానికి కాలపరిమితి లేని యోగాను బహుమతిగా ఇచ్చిందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. రేపు జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈ ఉదయం 24 కౌంట్‌డౌన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేంద్ర బొగ్గు గనులు, ఉక్కు మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఈవెంట్‌లో వేలాది మంది విద్యార్థులు, యువత, యోగా సాధకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ... యోగాను ఒక ఉత్సవంగా జరుపుకోవడానికి ప్రజలంతా స్ఫూర్తితో ఏకమయ్యారని అన్నారు. యోగా అనేది మనకు

మనం చేసుకునే ప్రశాంతమైన , క్రమశిక్షణతో కూడిన ప్రయాణం అని వివరిస్తూ , ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని విజ్ఞప్తి చేశారు.

(**SOUNDBYTE- GOVERNOR**)

కేంద్ర బొగ్గు గనులు , పర్యాటక శాఖల మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ... రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో 5 లక్షల మందితో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటారని , ఇది తెలుగు ప్రజలకు గర్వకారణమని అన్నారు. యోగా మన దేశం ప్రపంచానికి ఇచ్చిన గొప్ప బహుమతి అని , ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాలు యోగా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు.

(**SOUNDBYTE- కిషన్ రెడ్డి**)

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... యోగా ఒక చికిత్స, ఒక ఔషధం అని అభివర్ణించారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని కోరుతూ , యువత యోగాను ఒక లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భుపతిరాజు శ్రీనివాస వర్మ కూడా పాల్గొన్నారు. సినీ నటులు కుష్బూ , సాయి ధరమ్ తేజ్ , తేజ సజ్జా, మీనాక్షీ చౌదరి, పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
(MSM/MSL)

ఖమ్మం -పొంగులేటి

రాష్ట్రంలో సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా సాయం అందుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. వానాకాలం సీజన్ ఆరంభంలో రైతులు పెట్టుబడికి ఇబ్బంది పడకుండా రైతు భరోసా ద్వారా ఎకరాకు 6 వేల రూపాయలు జమ చేస్తున్నామని చెప్పారు. అన్నదాతలు విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలోనే పెట్టుబడి సాయం అందించడం ద్వారా వారి ఇక్కట్లు తీరనున్నాయని చెప్పారు. ఖమ్మం జిల్లా,

మధిర మండలంలో ఈ ఉదయం మంత్రి ఓ ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం మడుపల్లి గ్రామంలో రైతులతో మాట్లాడారు.

(పీటీసీ, ఖమ్మం)

రైతు భరోసా

రైతు భరోసా పథకం కింద వానాకాలం సీజన్ కు పంట పెట్టుబడి సాయం కోసం రైతుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి. ఐదో రోజు , నిన్న రాష్ట్ర ప్రభుత్వం 5 ఎకరాల వరకు భూమి ఉన్న 4 లక్షల 43 వేల పైచిలుకు రైతుల ఖాతాల్లో 11 వందల 89 కోట్ల రూపాయలు జమ చేసింది. ఈ పథకం ద్వారా నిన్నటి వరకు మొత్తం 62 లక్షల 47 వేల 288 మంది రైతులకు 6 వేల 404 కోట్ల రూపాయాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని ప్రభుత్వం తెలిపింది.

(డెస్క్)

రైతు భరోసా-నల్లగొండ

రైతు భరోసా కింద నల్లగొండ జిల్లాలో ఇప్పటి వరకు 4లక్షల 75 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 516 కోట్ల రూపాయలు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఈరోజు లోగా రైతుభరోసా కోసం రైతు వేదికల్లోవ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

(పిటిసి నల్లగొండ జిల్లా)

సిరిసిల్ల-రైతు భరోసా

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతు భరోసా కింద మూడు రోజుల్లో 99.5 కోట్ల రూపాయలకు పైగా నగదు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు.

(పీటీసీ, సిరిసిల్ల)

**బీజేపీ**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే నేపథ్యంలో BJP సమాయత్తమవుతోంది. ఈ సందర్భంగా జీ రోజు నుంచి వరుసగా కీలక సమావేశాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ M.Pలు, M.L.Aలు, M.L.Cల సమావేశం జరుగుతోంది. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. పార్టీ అంతర్గత సమస్యలు, స్థానిక సంస్థల ఎన్నికలు , భవిష్యత్ కార్యక్రమాలపై సమావేశంలో చర్చిస్తున్నారు.

(SDP)

**BREAK**

చామల-బనకచర్ల

తెలంగాణ జలహక్కులకు నష్టం కలిగించేలా ఆంధ్రప్రదేశ్ చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం , పోతిరెడ్డిపాడు పనులు జరుగుతున్నప్పుడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదని , ఇప్పుడు బనకచర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వాదనను పరిగణనలోకి తీసుకోకపోతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్

రెడ్డి చెబుతున్నారని తెలిపారు. కానీ , ఈ అంశంలో రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ పార్టీ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు.

(డెస్క్)

మావోయిస్టు బంద్-ఆసిఫాబాద్

నిషేధిత మావోయిస్టు పార్టీ ఈరోజు ఇచ్చిన బంద్ పిలుపుతో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాలతో నిన్న అర్ధరాత్రి నుంచే సరిహద్దుల్లో పెట్రోలింగ్ మొదలుపెట్టారు.జిల్లాలో మొత్తం ఆరు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తూ, గ్రామాల్లో కొత్తవాళ్లు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని డప్పు చాటింపు చేశారు. జిల్లాలో బంద్ ప్రభావం పెద్దగా లేకపోయినా , ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు.

(పీటీసీ, ఆసిఫాబాద్)

యోగా -మహబూబ్‌నగర్

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమన్వయకర్త రామాచారి మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల మానసిక స్థైర్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ప్రతి రోజు కనీసం 45 నిమిషాల పాటు యోగా ఆసనాలు , ధ్యానం చేసే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.

(పీటీసీ, మహబూబ్‌నగర్)

యోగా-వనపర్తి

ఆరోగ్య సమస్యలను నియంత్రించుకునేందుకు యోగా సాధన ఉపయుక్తంగా ఉంటుందని వనపర్తి మహిళా నిత్యయోగా సాధన కేంద్రం సభ్యురాలు రాజశ్రీ అన్నారు.

(బైట్ : మహిళా నిత్య యోగా సాధన కేంద్రం రాజశ్రీ)

పిటిసి, వనపర్తి

మోదీ 11 ఏళ్ల పాలన- మహబూబాబాద్

ప్రధానమంత్రి మోదీ తన 11 సంవత్సరాల పాలనలో దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపారని భారత వాయుసేనలో పనిచేసి పదవి విరమణ చేసిన మహబూబాబాద్ జిల్లాకు చెందిన బొమ్మ కేశవరావు అంటున్నారు.

(బైట్ బొమ్మ కేశవరావు )

(మహబూబాబాద్ జిల్లా, పి.టి.సి)

మోదీ-11 ఏళ్ల పాలన నిర్మల్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ 11 ఏళ్ల పాలనపై నిర్మల్ జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని నిర్మల్ జిల్లాకు చెందిన రావుల రాంనాథ్ ఆకాశవాణితో చెప్పారు.

(పీటిసి నిర్మల్ జిల్లా)

వాతావరణం

రాష్ట్రంలో నేటి నుంచి రాబోయే మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు , రేపు ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల , కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి , వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ఉరుములు, మెరుపులతో పాటు అక్కడక్కడ బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)

కరీంనగర్ -క్రీడలు

దేశంలోనే తెలంగాణను క్రీడల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన 39వ ఒలింపిక్ డే క్రీడా జ్యోతి రిలే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పాల్గొని రిలేను ప్రారంభించారు.

(పీటీసీ, కరీంనగర్)

కొత్తగూడెం-క్యాన్సర్ పరీక్ష

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మారుతి నర్సింగ్ కళాశలల , లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం సంస్థల ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లోని భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కాలేజీలో ఎల్లుండి, దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం నాడు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ , చికిత్సా శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈరోజు విడుదల చేశారు.

(పీటీసీ, కొత్తగూడెం)

**సస్పెండ్**

విధుల పట్ల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేయడంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో రాజన్న సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య గిరిజన గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ మంజిత్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి ఉత్తర్వులు జారీచేశారు. కోనరావుపేట మండలం మరిమడ్ల గురుకులం ప్రిన్సిపాల్ రాము సూరత్ యాదవ్ కు తాత్కాలిక ప్రిన్సిపాల్ గా అదనపు బాధ్యతలు
అప్పగించారు.

(పీటీసీ, సిరిసిల్ల)